# షేర్షా పరిపాలనా విధానం

ఐ.ఎల్.ఎన్. చంద్రశేఖర్ రావు

చరిత్ర శాఖాధిపతి

ప్రభుత్వ పురుషుల కళాశాల(అటానమస్)

కడప.

# షేర్షా (1540 - 45)




- సూర్ వంశానికి చెందినవాడు
- పూర్వీకులది ఆఫ్ఘనిస్తాన్‌లోని రోహిపాంత్రం

- తాత ఇబ్రహీంసూర్ కాలంలో
  పంజాబ్‌కు వలస
  హిస్సార్ ఫిరోజాలో జాగీర్దారు
  ‘జమార్‌ఖాన్’ వద్ద ఉద్యోగం
- తండ్రి హసన్ ఖాన్ “ ససరామ్” జాగీర్దారు




- 1472 లో జననం
- అసలు పేరు ఫరీద్
- సవతి తల్లి వల్ల కష్టాలు - ఇల్లువదిలి జాన్‌పూర్ చేరాడు
- జమాల్‌ఖాన్ వద్ద అరబ్బీ, పారశీక భాషల అధ్యయనం
- చరిత్ర, గణిత శాస్త్రాల్లో ప్రావీణ్యం

- 1497 - 1518 ససరామ్ జాగీర్దార్‌గా
- తర్వాత ఇబ్రహీంలోడి సైన్యంలో ఉద్యోగం
- 1520 లో తండ్రి మరణం జాగీర్దార్ పదవిలో కొంతకాలం
- బీహార్ గవర్నర్ బహర్‌ఖాన్ వద్ద ఉద్యోగం
- పులిని చంపి "షేర్‌ఖాన్" అనే బిరుదు
- బాబర్ వద్ద కొంతకాలం ఉద్యోగం



➢ చూనార్ పాలకుడు తేజ్‌ఖాన్ మరణం
➢ ఆయన భార్య ‘ లాడ్లీ బేగం ’ ను వివాహం
➢ చూనార్ పాలకుడు
➢ బీహార్‌పై ఆధిపత్యం
➢ ఆర్థిక, సైనిక శక్తి చేకూరింది

## 1537 - 40 హుమయున్ తో 3 యుద్ధాలు


1. చూనార్
2. చౌసా
3. కనూజ్



- విజయం - ఢిల్లీ సింహాసనం స్వాధీనం
- 'షేర్షా' పేరుతో పట్టాభిషేకం
- 1540 - 45 మధ్య 5 సం॥ పాలన
- 'రెండవ ఆఫ్ఘన్' రాజ్యం, సూర్ వంశపాలన అని పేరు




- అనేక విజయాలు
- 1541 లో సింధూ, ముల్తాన్
- 1542 - మాళ్వా
- 1543 - రాజాపూరన్‌మల్‌ను ఓడించి రైసిన్ దుర్గం




- 1543 రాజామల్ దేవ్ - మార్వార్
- 1543 - ఉదయ్‌సింగ్ - మేవార్
- సార్వభౌమత్వం అంగీకరించిన వారికి రాజ్యాన్ని యిచ్చి సామంతులుగా చేసుకున్నాడు

# బుందేల్ ఖండ్ ముట్టడి (1545 మార్చి 22)

- కిరాత్‌సింగ్ శత్రువులకు ఆశ్రయం
- కలెంజర్ కోట ముట్టడి
- కోట స్వాధీనం అయితే పేలుడులో షేర్షాకు గాయాలు
- 1545 మే 22 న మృతి

# పరిపాలనా విధానం

- పరిపాలనాదక్షుడు
- నూతన పరిపాలనా వ్యవస్థకు శ్రీకారం
- భవిష్యత్తుపాలకులకు మార్గదర్శకుడు

*"పరిపాలనా విధానంలో ఏ ప్రభుత్వం చివరకు బ్రిటీష్ వారు కూడా షేర్షా అంతటి వివేకాన్ని ప్రదర్శించలేదు "*- కీన్



# పరిపాలనా వ్యవస్థ

## కేంద్రం

- సుల్తాన్ అత్యున్నత అధికారి, సర్వాధికారాలు
- పాలనలో సహకరించడానికి మంత్రులు/కార్యదర్శులు

# మంత్రులు/కార్యదర్శులు

1. “దివాన్-ఇ-విజారత్”-ఆర్ధికశాఖ- వజీర్
2. “దివాన్-ఇ-అరీజ్”-రక్షణశాఖ-
   అరీజ్-ఇ-ముమాలిక్
3. “దివాన్-ఇ-రసాలత్”-విదేశీవ్యవహారాలశాఖ
4. “దివాన్-ఇ-ఇన్షా”-దేశీయ వ్యవహారాలశాఖ
5. “దివాన్-ఇ-బరీద్”-గూఢాచారిశాఖ
6. ముఖ్యఖాజీ-న్యాయశాఖ

# పరిపాలనా విభాగాలు

- సామంత రాజ్యాలు - సామంతరాజులు
- ఇక్తాలు-ఫౌజ్‌దార్ (మిలిటరీ అధికారి)
- లాహోర్, పంజాబ్, మాళ్వ, అజ్మీర్ లలో

  గవర్నర్‌లు-ప్రత్యేక అధికారాలు లేవు
- ప్రత్యేక రాష్ట్రాలు లేవు

❖ రాజ్యం → సర్కారు → పరగణాలు → గ్రామాలు

## సర్కారు:

❖ 66 సర్కార్లు

1) *షిక్‌దార్-ఇ-షిక్‌దారన్*-శాంతి భద్రతల రక్షణ-ప్రధాన అధికారి

2) *మున్సిఫ్-ఇ-మున్సిఫాన్*-రెవిన్యూ, న్యాయ వ్యవహారాలు

➢ అనేకమంది క్రిందిస్థాయి ఉద్యోగులు

# పరగణా

1. **శిక్‌దార్** : ప్రధాన అధికారి, శాంతిభద్రతలరక్షణ
   క్రిమినల్ న్యాయం
2. **అమీన్** : రెవిన్యూ అధికారి
3. **ఫోతేదార్** : కోశాధికారి
4. **కానుంగో** : భూమిశిస్తు వసూలు పర్యవేక్షణ
5. **కార్‌కూన్** : హిందీ, పారశీక భాషల్లో లెక్కలు వ్రాయడం
6. **ముస్సిఫ్** : సివిల్ న్యాయవ్యవహారాలు

# గ్రామం

- గ్రామ పెద్దలతో కూడిన పంచాయితి
- పన్ను వసూలుకు అధికారుల నియామకం *చౌకీదార్, పట్వారీ* అనే ఉద్యోగులు
- వంశపారం పర్యం

# సైనిక సంస్కరణలు

- మొగల్ సైనిక విధానానికి సృష్టి
- ఆఫ్ఘనిస్తాన్ నుంచి సైనికుల నియామకం
- అశ్వీకదళం, కాల్బలం, తుపాకీదళం, మరఫిరంగులు అనే నాలుగు దళాలు
- 1,50,000 అశ్వీకదళం
- 25,000 కాల్బలం

- ‘ఫౌజ్’ ల ఏర్పాటు – ‘ఫౌజ్‌దార్’
- సిద్ధసైన్యంకు అధిక ప్రాధాన్యత
- జాగీర్లకు బదులు వేతనాలు
- సామార్థ్యాన్ని బట్టి నియామకం
- గుర్రాలపై ముద్రలు
- సైనికుల పట్టీల తయారి
- వేతనాలు సైనికాధికారుల ద్వారా కాకుండా ప్రభుత్వమే నేరుగా చెల్లించేపద్ధతి

# గూఢాచారి వ్యవస్థ

- దేశంలో ప్రధానమైన ప్రాంతాల్లో గూఢాచారుల నియామకం
- *"దరోగ-ఇ-దాగ్‌చౌకీ"* గూఢాచారి శాఖ అధిపతి
- వస్తువుల ధరలు, రాజకీయ విషయాలు షేర్షా తెలుసుకునేవాడు.

- వెంటనే పరిష్కరించి తిరుగుబాట్లు జరగకుండా చర్యలు
- షేర్వా పరిపాలనా వ్యవస్థ సుస్థిరతకు దోహదం

# ఆర్థిక సంస్కరణలు

## భూమి శిస్తు: (చారిత్రాత్మకమైన సంస్కరణ)

- ప్రధాన ఆదాయం
- పాత జాగీర్ధారి వ్యవస్థకు స్వస్తి
- నూతన విధానాన్ని

అనుసరించాడు-"రైత్వారీ విధానం"

- భూమిని సర్వే-'**బిగా**' అనే కొల బద్ధ
- భూసారాన్ని బట్టి "మూడు" రకాలుగా

విభజన

1) ఉత్తమ

2) మధ్యమ

3) అధమ

ప్రతి భాగంలోనూ 1/3 వంతు శిస్తుగా నిర్ణయం

- “పట్టా”-ప్రభుత్వం రైతులకు యిచ్చేపత్రం
- “కబూలియాత్”-రైతు ప్రభుత్వానికి ఇచ్చే పత్రం
- శిస్తు నిర్ణయించే సమయంలో ఉదారంగానూ, వసూలు చేసే సమయంలో కఠినంగానూ ఉండమని ఆదేశం

- బంజరు భూములను సాగులోనికి తెచ్చేందుకు కృషి
- బావులను తవ్వి నీటి సౌకర్యాల ఏర్పాటు
- వ్యవసాయాభివృద్ధికి రైతులకు ఋణాలు “తక్కావి”

# విమర్శ

- శిస్తుతో పాటు –

  *“జరిమానా, ముహిసిలానా”*

  వంటి ఫీజులు చెల్లించాల్సి వచ్చింది
- చిన్న, సన్నకారు రైతులకు భారం
- ధనిక, పెద్ద రైతులు అధికారులతో

  కుమ్మక్కు

# ఇతర ఆదాయాలు

- వాణిజ్య పన్ను, టంకసాల పన్ను, ఉప్పు పన్ను, ఎగుమతి దిగుమతి పన్నులు, జిజియా పన్ను, వృత్తి పన్ను, రవాణా పన్ను, అమ్మకపు పన్ను
- నిర్వాసితుల ఆస్తి
- " ఖాంస్ " - యుద్ధంలో కొల్లగొట్టిన ధనంలో 1/3 వంతు

# వ్యయాలు

- ప్రజోపయోగ కార్యక్రమాలు
- వ్యవసాయాభివృద్ధి
- సైనిక వ్యయం, రాజ్య వ్యయం
- సంక్షేమ కార్యక్రమాలు

# వర్తక, వ్యాపారాలు

- అన్ని రకాల రహదారి పన్నులు రద్దు
- దిగుమతి పన్ను 2 1/2 శాతం
- వస్తువులు మార్కెట్ లో అమ్మేచోట 2 1/2 శాతం వర్తక సుంఖంగా విధింపు
- వ్యాపార సంఘాలపై పన్నుల విధింపు
- వసూలుకు తూర్పున సోనార్‌గాం వద్ద పశ్చిమాన రొహటాస్ ఘర్ వద్ద అధికారుల నియమాకం.

# రహదారుల నిర్మాణం


- ➤ రహదార్లు రాజ్య రక్షణకు, వ్యాపారాభివృద్ధికి మూలం
- ➤ రాజ్యమంతా రహదార్ల నిర్మాణం

1) బెంగాల్ - లాహోర్

2) ఆగ్రా - బుర్హాన్ పూర్

3) ఆగ్రా - జోద్‌పూర్ - చితోడ్

4) లాహోర్ - ముల్తాన్



- రోడ్ల వెంట 1700 సత్రాలు, విశ్రాంతి భవనాలు నిర్మాణం
- ఇరువైపులా చెట్లు
- హిందూ ముస్లింలకు ప్రార్థనా మందిరాలు
- మంచినీటి బావులు, గుర్రాలకు గ్రాసం, ప్రయాణికులకు ఆహారం
- రక్షణకు పోలీసుల నియామకం

# తపాల వ్యవస్థ

- విశ్రాంతి భవనాలు తపాలా కేంద్రాలుగా ఉపయోగం
- ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి అశ్వీక దళం
- 8 కిలోమీటర్లకు ఒక *'సరాయి'*
- *'షహ్నా'* అనే ఉన్నతాధికారులు
- దీని వల్ల అన్ని ప్రాంతాల విశేషాలు ఎప్పటికప్పుడు సుల్తాన్‌కు తెలిసేవి.

# నాణెములు



- విలువ కోల్పోయిన నాణెముల స్థానంలో నూతన నాణెములు
- మిశ్రమ లోహ నాణెముల రద్దు
- బంగారు, వెండి, రాగి నాణెములు

- 180 గ్రా॥

రూపాయి నాణెం






- 'దామ్'అనే నాణెం

1/2, 1/4, 3/4 విలువ

లో ముద్రించాడు

- ఆధునిక రూపాయికి ఆధారం
- ఆంగ్లేయుల పాలనలో కూడా అమలు

# న్యాయవ్యవస్థ

- న్యాయ, ధర్మ రక్షణకు ప్రత్యేక శ్రద్ధ
- షేర్వా ప్రధాన న్యాయాధికారి
- కేంద్రం-ముఖ్యఖాజీ

సర్కార్ - మున్సిఫ్

పరగణా - అమీన్

గ్రామం - పంచాయితీలు

- హిందూ, ముస్లిం సంప్రదాయాల ప్రకారం న్యాయం
- కఠిన శిక్షలు-అంగ విచ్ఛేదనం, కారాగారవాసం, కొరడాదెబ్బలు
- నిష్పాక్షికంగా శిక్షలు
- షేర్షాకు శాశ్వతమైన కీర్తి అక్బర్‌కు మార్గదర్శకం

# మతము


- *షేర్షా-సున్ని మతస్థుడు*-ఐదుసార్లు క్రమం తప్పకుండా నమాజు
- *ఉలేమాల* సలహాలను పాటించాడు
- ఇతర మతాలను సమానంగా చూశాడు
- *'జిజియాపన్ను'* విధించినా, హిందువులను వ్యతిరేకించలేదు

- హిందురాజులను గౌరవించి, వారి మన్ననలు అందుకున్నాడు
- *'పురానఖిల్లా'* లో నిర్మించిన మసీదులో హిందూ, మహ్మదీయ శిల్పకళ



# భవన నిర్మాణం

- గొప్ప భవన నిర్మాత
- వాయువ్య ప్రాంతాల రక్షణకు జీలం నది ఒడ్డున “ రొహాటాస్ ఘర్ కోట ” నిర్మాణం
- లక్నోలో కోట



The Kabuli Gate.

# షేర్షా సమాధి



- ససరామ్‌లోని సమాధి
  ఇండ్-ఇస్లామిక్ పద్ధతిలో నిర్మాణం
  (బీహార్-షాహాబాద్ జిల్లా)

# విమర్శ

చరిత్ర కారుల్లో విభిన్న అభిప్రాయాలు

- అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలోనివే-కొత్తవేమీ లేవు.
- "కేవలం వున్న వాటినే సంస్కరించాడు కొత్తగా చేసిందేమి లేదు"

- ఆర్.త్రిపాటి, పి. సరాన్

➢ “ చరిత్రలో శాశ్వత స్థానం”

- ఎరిస్కన్, కానుంగో

“ షేర్షా తన రాజకీయ సంస్కరణలు, మత సహన విధానాలతో తనకు తెలియకుండనే అక్బర్ ఘనతకు పునాదులు వేశాడు”

- ఈశ్వరీప్రసాద్

- అచంచల కార్యదీక్ష, పట్టుదల, సైనిక శక్తి వల్ల విజయాన్ని సాధించాడు.
- సామ్రాజ్య నిర్మాతగా, విజేతగా, పాలనాదక్షుడుగా చరిత్రలో శాశ్వత స్థానం.